

## కేటీపీఎస్ 8వ దశ నిర్మాణం చేపట్టాలని

### -టీజీ జెన్‌కో సీఎండీకి వినతి

**టి మీడియా, జూలై 14,పాల్వంచ,:** కేటీపీఎస్ 8వ దశ నిర్మాణం చేపట్టాలని కోరుతూ కేటీపీఎస్ 8వ దశ సాధన సమితి సోమవారం టీజీ జెన్‌కో సీఎండీ హరీశ్‌కు వినతిపత్రం అందజేసింది. హైదరాబాద్‌లో విద్యుత్ సౌదాలో పాల్వంచకు చెందిన కేటీపీఎస్ 8వ దశ సాధన సమితి సమావేశం చైర్మన్ సీతారాం రెడ్డి అధ్యక్షత, కన్వీనర్ మంగీలాల్ సమక్షంలో జరిగింది. పాల్వంచ పట్టణంలో ఉన్న కేటీపీఎస్ పాత ప్లాంట్ ప్రాంగణంలో 800 మెగావాట్ల సామర్థ్యంతో కొత్త పవర్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేయాలనే ప్రధాన లక్ష్యంతో సమావేశం నిర్వహించారు. ఈ అంశంపై సీఎండీ స్పందిస్తూ.. విషయాన్ని ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే అనుమతులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం సాధన సమితి ప్రతినిధులు టీజీ జెన్‌కో డైరెక్టర్లు హెచ్‌ఆర్ కుమార్ రాజ్, థర్మల్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, హైడల్ డైరెక్టర్ బాలరాజు, కోల్ కమర్షియల్ డైరెక్టర్ నాగయ్య, ఈడీ డైరెక్టర్ లక్ష్మయ్యను కలిసి పవర్ ప్రాజెక్ట్‌పై అభిప్రాయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 1104 జెన్‌కో అధ్యక్షుడు కేశబోయిన కోటేశ్వరరావు, ఎస్టీ అసోసియేషన్ నాయకుడు ప్రవీణ్, ఇంజినీరింగ్ అసోసియేషన్ తరపున నెహ్రూ వెంకట్ నారాయణ రెడ్డి, ఏఐటీసీ సుమన్, వెంకటేశ్వర్లు, వెంపటి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సమస్యలపై పోరాటాలు

### -పొన్నం వెంకటేశ్వరరావు

**టి మీడియా, జూలై 14,%-%బోనకల్లు :**
వ్యవసాయ కూలీలకు ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించనున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు తెలిపారు. బోనకల్లు మండల కేంద్రంలోని వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ వర్క్ షాపు బట్టు పురుషోత్తం అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనట్లు తెలిపారు. వ్యవసాయ సీజన్ ముగిసిన తర్వాత పనులు లేక కూలీలు ఆంధ్రా ప్రాంతానికి ఉపాధి కోసం వలస పోతున్నారన్నారు.ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం పని చేస్తున్నాయని విమర్శించారు. మధిర డివిజన్ వ్యాప్తంగా ఈనెల 25 నాటికి అన్ని గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీలను వేయాలని, 28 నాటికి మండల మహాసభలు పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని సీతారామ ప్రాజెక్ట్‌ను యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలన్నారు. గోదావరి జలాలను పాలేరులో కలపడం వల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వ్యవసాయానికి తిరుగుండదన్నారు. రైతులకు పుష్కలంగా సాగునీరు లభిస్తుందని దీని ఫలితంగా కూలీలకు ఉపాధి దొరుకుతుందన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి కిలారు సురేశ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బంధం శ్రీనివాసరావు, వత్సవాయి జానకి రాముల, వేల్పుల భద్రయ్య, మంద సైదులు, కొమ్మినేని సీతారాములు, ఉప్పర శ్రీను, కొండా నాగేశ్వరరావు, చట్టు వీరబాబు, జివిఆర్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## డివిజన్ నూతన ఏడిఎ గా సతీష్

**టీ మీడియా, జులై 14 ,ప్రతినిధి:**కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులుగా మిట్టపల్లి సతీష్ సోమవారం పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ ఏడిఎ గా పని చేసిన సరిత డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ గా పదోన్నతి పై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి వెళ్లారు.కాగా సతీష్ ఖమ్మం రైతు శిక్షణ కేంద్రంలో సహాయ వ్యవసాయ సంచాలకులుగా పని చేస్తున్నారు.ఈ సందర్భంగా ఆయనకు స్థానిక వ్యవసాయాధికారిణి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు,కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు



## కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సాయం

**టి మీడియా, జూలై 14,పాల్వంచ :** పాల్వంచ మార్కెట్‌లో కూరగాయలు అమ్ముకునే పుల్లయ్య, పార్వతమ్మ దంపతుల మనవడు శివ(17) కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. రెండు కిడ్నీలు చెడిపోవడంతో చికిత్స చేయించేందుకు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారు. విషయం తెలిసిన వర్తక సంఘం కన్వీనర్ చాలవాది ప్రకాశ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి సోమవారం రూ.17,500 ఆర్థిక సాయం అందజేశారు.



# హుండీల దొంగ దొరికిండు..

**టి మీడియా, జూలై 14,ఏటూరు నాగారం :**
సోమవారం ఉదయం ఏటూరు నాగారం బస్టాండ్ సెంటర్‌లో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించి పోలీసులను చూసి పరిగెత్తుతుండగా అతని పట్టుకొని విచారించారు. ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడుతూ హుండీలను తస్కరిస్తున్న వ్యక్తిని పోలీసులు సోమవారం ఉదయం పట్టుకున్నారు. ఈనెల 2వ తేదీన మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గుణపంతో తలుపు తాళాలు పగలగొట్టి గర్భగుడిలో ఉన్న హుండీని ఎత్తుకుపోవడమే కాకుండా ఈ నెల 11వ తేదీన రామన్నగూడెంలోని శివాలయంలో కూడా తలుపు తాళాలు పగులగొట్టి హుండీ ఎత్తుకుపోయి చోరీకి పాల్పడిన వ్యక్తిని పోలీసులు సోమవారం ఉదయం అరెస్టు చేసి రిమాండ్ పంపించారు. ఎస్ఐ రాజకుమార్ ఈ మేరకు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి చోరీకి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు తెలిపారు. సోమవారం ఉదయం ఏటూరు నాగారం బస్టాండ్ సెంటర్‌లో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించి పోలీసులను చూసి పరిగెత్తుతుండగా అతని పట్టుకొని విచారించారు. ఈ క్రమంలో సాయిబాబా ఆలయంలో చోరీకి పాల్పడిన సమయంలో ఉన్న సీసీ కెమెరా రికార్డ్ అయిన వ్యక్తి.. పట్టుబడిన వ్యక్తి ఒక్కరిగానే ఉన్నట్లు గుర్తించి పోలీసులు విచారణ చేపట్టారు. దీంతో పట్టుబడిన వ్యక్తి హుండీల దొంగగా గుర్తించారు. పట్టుబడిన దొంగ తాడ్వాయి మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన చేల సందీప్‌గా తమ విచారణలో వెల్లడైందని సీఐ పేర్కొన్నారు. పట్టుబడిన సందీప్ నుంచి రూ. 1100 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు. వాహనాల తనిఖీలో ఎస్ఐ రాజకుమార్ కానిస్టేబుల్ సదానందం హరీష్ తదితరులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.





## చెరువులో అక్రమ తవ్వకాలు అపాలని ధర్నా

**టీ మీడియా,జులై14, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి పెద్దచెరువు, కుంటలలో అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తున్నారని వాటిని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం కారేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కారేపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో మత్స్యకారులు గ్రామస్తులు ఈ ధర్నా లో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు మట్టి పేరుతో అక్రమార్కులు యదేచ్ఛగా పెద్దచెరువు, కుంటలలోని మట్టిని అమ్ముకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులో పెద్ద గుంతలు తీయటంతో అవి ప్రమాద భరితంగా మారి మత్స్యకారులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే చెరువు కబ్జాతో కుచించుక పోయిందని,అక్రమ మట్టితవ్వకాలతో మత్స్యకారులకు జీవనంపై ప్రభావం పడుతుందన్నారు. వెంటనే మట్టి తోలకాలు ఆపటానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. దీనికి సంబంధించి వినతిపత్రాన్ని తహసీల్దార్ అనంతుల రమేష్ కు అందజేశారు. ఈకార్యక్రమంలో మత్స్యసహకారం సంఘం అధ్యక్షకార్యదర్శులు తురక సాంబయ్య, చింతల సంపత్‌కుమార్, తురక రాంబాబు, అక్కుల రామకృష్ణ, తురక నారాయణ, నాగరాజు, చింతల హన్మంతు, పిట్టల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ నేతని పరామర్శించిన టీటీడీ సభ్యులు

**టీ మీడియా,జులై14, సింగరేణి (కారేపల్లి) :**
కారేపల్లి మండల టీడీపీ నేత మండెపూడి శ్రీనివాసరావుకు ఇటీవల గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ ఒమెగాలో అసుపత్రిలో స్టంట్ వేయించుకున్నారు. ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన మండెపూడి శ్రీనివాసరావును సోమవారం జాతీయ తెలంగాణ టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి, రాష్ట్ర ఐటీడీపీ అధ్యక్షులు హరికృష్ణ లు పరామర్శించారు. శ్రీనివాసరావు ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుకున్నారు. పరామర్శించిన వారిలో టీడీపీ ఖమ్మం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు డాక్టర్ రామనాథన్, రాష్ట్ర కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు కాపా కృష్ణ మోహన్, గుత్తా సీతయ్య, హనుమంతరావు, పూర్ణచందర్‌రావు, గంగారబోయిన శ్రీనివాసరావు, మారబోయిన రాము, సక్రు, నరేష్, లావణ్య, ఝాన్సీ తదితరులు ఉన్నారు.



## ఆర్టీసీ బస్‌ను ఢీకొట్టిన యాష్ ట్యాంకర్

**టీ మీడియా,జూలై14,సింగరేణి(కారేపల్లి) :** ప్రయాణికులను దింపటానికి బస్ స్టేషన్‌లో ఆగి ఉన్న ఆర్టీసీ బస్‌ను వెనక నుండి యాష్ ట్యాంకర్ లారీ ఢీకొట్టిన ఘటన కారేపల్లి మండల పరిధిలోని కామేపల్లి స్టేజీ వద్ద సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం నుంచి ఇల్లందు వస్తున్న ఆర్టీసీ బస్ కామేపల్లి బస్ స్టేజీలో ప్రయాణికులను దింపటానికి ఆగింది. వెనక నుంచి వచ్చిన యాష్ ట్యాంకర్ లారీ, బస్‌ను బలంగా ఢీకొట్టింది. ఈప్రమాదంలో ఆర్టీసీ బస్ డ్రైవర్ అంజి, ప్రయాణికులు వర్స రమాదేవి, శ్రీవిద్య, భూక్యా శ్యైర్య, సీత లకు తీవ్రగాయాల్కైనాయి. వీరిని 108 ద్వారా ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని కారేపల్లి ఎస్సై బ్కైరు గోపి సందర్శించారు. ప్రమాద సమయంలో బస్‌లో 47 మంది ప్రయాణికులు ఉన్నట్లు బస్ కండక్టర్ బీ.ఉపేందర్ తెలిపారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## 17న కోటమైసమ్మ తల్లి జాతర దుకాణాల వేలం

**టీ మీడియా,జులై14, సింగరేణి (కారేపల్లి):**
దసరా సందర్భంగా పెద్ద ఎత్తున జరిగే ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి జాతరలో దుకాణాల ఏర్పాటుకు వేలం పాటను ఈనెల 17వ తేదిన నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త డాక్టర్ పర్సా పట్టాభిరామారావు, ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు తెలిపారు. దేవదాయశాఖ కమీషనర్ ఉత్తర్వులు అనుసరించి జాతరలో కొబ్బరికాయలు, పూజసామాగ్రి అమ్మకాలు, లడ్డుపులిహెూర అమ్మకాలు, పుట్నాలు, పేలాలు అమ్మకాలు, కొబ్బరిచిప్పలు ప్రోగుకు, మిఠాయిలు అమ్మకాలు, ఐస్ అమ్మకాలకు వేలం పాటను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 11 రోజుల పాటు కాలపరిమతి గాను వేలంలో పాల్గొనువారు ధరావతు సొమ్ము చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు. హెచ్చుపోటదారులకు ల్కైసెన్స్ హక్కులు కల్పించటం జరుగుతుందన్నారు. బహిరంగ వేలం ను ఆలయ ప్రాంగణంలో 17వ తేది ఉదయం 11 గంటలకు దేవదాయశాఖ ఉన్నతాధికారుల సమక్షంలో ప్రారంభించటం జరుగుతుందన్నారు.





## మృతుని కుటుంబానికి గౌసుద్దీన్ చేయూత

**-పేదలకు భరోసా కల్పిస్తున్న బీఆర్ఎస్ నేత**

**టీ మీడియా,జులై14, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి మండలం భరత్‌నగర్ కాలనీలో ఇటీవల మృతి చెందిన మైప బాలరాజు కుటుంబానికి బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్కె.గౌసుద్దీన్ చేయూత నందించి దాతృత్వాన్ని చాటారు. సోమవారం బాలరాజు కుటుంబాన్ని పరామర్శించిన గౌసుద్దీన్ రూ.5వేల నగదు, 50కేజీల బియ్యంను అందజేశారు. కారేపల్లిలో పేదలకు ఎలాంటి కష్ట,నష్టం వచ్చినా రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా తానున్నాంటూ భరోసా కల్పించే గౌసుద్దీన్ సేవా గుణాన్ని గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు. ఈసందర్భంగా గౌసుద్దీన్ మాట్లాడుతూ పేదలకు తన స్థాయిలో సేవ చేయటంలో ఆత్మసంతృప్తి నిస్తుందన్నారు. మృతుల కుటుంబాలు, ఆనారోగ్య బాధితులు, నిరుపేద వృద్దులకు సాయం చేస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు అన్ని పండుగలకు పేదలకు దుస్తులు అందజేస్తున్నానన్నారు. తనకు వెన్నుదన్నుగా నిలుస్తున్న గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు డొంకెన రవీందర్ గౌడ్, సోమందల నాగరాజు, మైఫా పీరయ్య, పొక్కిలి యుగుందర్, ఎండి కలియుల్లాఖాన్, అబ్దుల్ వాహెబ్, షేక్ అజార్, ఫిరోజ్, ముస్తఫ్, మైపా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## మాదక ద్రవ్యాలు వద్దు మంచి అలవాట్లే ముద్దు: సీఐ

**టి మీడియా, జూలై 14,అశ్వారావుపేట :** నేటి యువత ముఖ్యంగా విధ్యార్థులు స్వీయ నియంత్రణ తో మెలుగుతూ, ఏది మంచి ఏది చెడు తెలుసుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సీఐ పి.నాగరాజు రెడ్డి సూచించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం కళాశాల ఎన్ఎస్-ఎస్ విభాగం ఆద్వర్యంలో ప్రిన్సిపాల్ అద్యక్షతన మాదక ద్రవ్యాలు %-% యువత భవిష్యత్ అనే అంశం పై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు ఆయన చెడు అలవాట్లు కు విద్యార్థులు దూరంగా ఉన్నట్లయితే సమాజంలో గౌరవం దక్కుతుందని,ఏదో ఒక లక్ష్యం నిర్ణయించుకొని దానిని సాధించడానికి ఇష్టపడి చదువుకోవాలని సూచించారు. దేశాన్ని మాదక ద్రవ్య రహిత దేశంగా నిర్మించేందుకు ప్రతి ఒక్కరు భాద్యత తీసుకోవాలని కోరారు. మాదక ద్రవ్యాల వినియోగం దేశ ఆర్థిక వ్యవస్థ మీద ప్రభావం చూపుతుందని,మారక ద్రవ్యాల గురించి తెలిస్తే 1908 కు ఫోన్ చేయాలని అన్నారు. శిక్షణా ఎస్ఐ అఖిల మాట్లాడుతూ ఇప్పటికే దేశంలో 8 శాతం మంది ప్రజలు ఏదో రకం అయిన డ్రగ్స్ కు అలవాటు పడ్డారని,వీటిని నివారించలేపోతే రాబోయే కాలంలో దేశ భవిషత్ ప్రమాదంలో పడుతుందని, అలా జరగకుండా ఉండాలంటే యువత ముఖ్యంగా విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉంటూ మన ఊరిలోని వారిని కూడా డ్రగ్స్ కు దూరంగా ఉంచే బాధ్యతను విధ్యార్థులు తీసుకోవాలని సూచించారు. స్టూడెంట్స్ కౌన్సిలర్ ఎం.అశోక్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నివారణ అంశాన్ని పట్టుదలతో తీసుకుందని, భవిష్యత్ లో తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా నిర్మించడమే మనందరి లక్ష్యం కావాలని అన్నారు. కార్యక్రమంలో ఏజీఎంఓ అరవింద్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దేగల నరసింహారావు, అధ్యాపకులు,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థినులకు సైకిళ్ళు పంపిణీ

**టి మీడియా, జూలై 14,పినపాక ప్రతినిధి:**
ఐటీసీ సహకారంతో అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 70మంది విద్యార్థినిలకు సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఐ టి సి యాజమాన్యానికి ఇలాంటి మహోత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టాలని కోరగా అడిగిందే తడవుగా మంజూరు చేసిన యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. పినపాక నియోజకవర్గంలో ట్రైబల్ విద్యార్థినిలకు 300 వందల సైకిళ్లను అందజేయనున్నారు. ఒక్క సైకిల్ విలువ 5000 రూపాయలు,మొత్తం 300 సైకిళ్లకు 15 లక్షల రూపాయలు వెచ్చించి సైకిళ్లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు సైకిళ్లను స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు ఐటీసీ సంస్థ యొక్క సామాజిక బాధ్యతను, ఎమ్మెల్యేచొరవను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, శ్రీ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్ రెడ్డి,ఐటిసి మేనేజర్ చెంగళరావు , తహసిల్దార్ మణిధర్ , ఎంపీ ఓ ముత్యాల రావు , ఎంఈఓ వీరస్వామి , ఎఫ్ ఆర్ ఓ రమేష్ , హెచ్ఎం యోగిత వేణి , పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## ఆత్మీయ భరోసాకు ఈజీఎస్‌తో లింక్ వద్దు

**టీ మీడియా,జులై14, సింగరేణి (కారేపల్లి) :** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయకూలీలకు ఇచ్చే ఇందిర అత్మీయ భరోసాకు ఈజీఎస్ పనితో సంబంధం పెట్టవద్దని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం కారేపల్లి భరత్ నగర్‌కాలనీలో వ్యవసాయకూలీలతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వాగ్ధానం చేసినట్లుగా భూమిలేని పేదలందరికి రూ.12వేలు అందించాలన్నారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, వారి పేర్లను గోప్యంగా ఉంచటంలో మతలబు ఏమిటని ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ.2500 అమలుకు నోచుకోవటం లేదన్నారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు ఉపాధి పని దినాలు 200 రోజులు కల్పిస్తూ రోజు కూలి రూ.600 చెల్లించాలని కోరారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెరగాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు ఇల్లంగి పిచ్చయ్య, పాసిన్ని నాగేశ్వరరావు, ముఠామేస్త్రి తొగర ఉప్పమ్మ, సోమందుల నిర్మల, కోపుల సుజాత, రాయల రాంబాయి, తొగరు సుజాత, తొగరు రోశమ్మ, అనంతగిరి హైమ, తులసిమొగ్గ శ్రీరాములు, బేతమల్ల ఎల్లయ్య, కృష్ణ, సాంబ, జనార్ధన, చంద్రకళ తదితరుల పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

**తహసిల్దార్ మణిధర్**



**టి మీడియా, జూలై 14, పినపాక ప్రతినిధి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు, ఈనెల 15, 16, 17 తేదీలలో మణుగూరు వాసవి నగర్ గిరిజన భవన్ లో మెగా ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు అశ్వాపురం తహసిల్దార్ మణిధర్ తెలిపారు. ఆధార్ కార్డులో ఎలాంటి సమస్యలున్నా, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అశ్వాపురం, మణుగూరు, పినపాక, కరకగూడెం, మండల ప్రజలకు తెలియజేశారు.



## కార్మికుల పెనాల్టీ యోచన విరమించుకోవాలి

**టి మీడియా, జూలై 14, పినపాక ప్రతినిధి:**
జూలై 9 సార్వత్రిక సమ్మె రోజు కాంటాక్ట్ కార్మికుల పెనాల్టీ యోచన విరమించు కోవాలని కోరుతూ ఐ ఎఫ్ టి యు హెచ్ ఎం ఎస్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం మణుగూరు ఏరియా అధికార ప్రతినిధి డీజీఎం పర్సనల్ సలగల రమేష్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నాసర్ పాషా, హెచ్ఎంఎస్ మణుగూరు బ్రాంచ్ కార్యదర్శి కోడిపెల్లి శ్రీలత మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల సవరణ నేపథ్యంలో నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చటానికి నిరసిస్తూ అఖిలపక్ష కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జూలై 9న దేశవ్యాప్త సమ్మె విజయవంతం అయిందని, అయితే కార్మిక చట్టాలను అనుసరించి పదిహేను రోజుల ముందుగానే సింగరేణి యాజమాన్యానికి జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇచ్చిన నేపథ్యంలో సమ్మెలో పాల్గొన్న అన్ని విభాగాల మణుగూరు ఏరియా కాంట్రాక్ట్ కార్మికులకు ఎలాంటి పెనాల్టీ విధించవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు అంగోత్ మంగీలాల్ పాల్గొన్నారు.

## అర్జీలను

నందు గల భూమి పూర్తి సర్వే చేసి తన పేరు నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం వైఎస్సార్ కాలనీకు చెందిన బి.ప్రవళిక డబుల్ బెడ్ రూమ్ ఇంటిని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్ కు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. లిమధిర మండలం సిరిపురం గ్రామ ఎస్సీ కాలనీ వాసులు స్మశాన వాటిక ఆక్రమణకు గురైందని, ఇక్కడ అక్రమంగా రేకుల షెడ్డు వేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ మధిరకు రాస్తూ వెంటనే పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి కే. శ్రీనివాస రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### గ్రంథాలయ చైర్మన్‌గా మహ్మద్ అబ్దుల్ హాఫీజ్‌ఖాన్

మైనార్టీ నాయకులు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తన నియమకానికి సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డితో పాటు జిల్లా మంత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## మాజీ సర్పంచ్ మృతి

**టి మీడియా, జూలై 14, పినపాక ప్రతినిధి:**
అశ్వాపురం మండల పరిధిలోని చింతిర్యాల మాజీ సర్పంచ్ కల్లూరి లక్ష్మీనారాయణ(35) అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఆయన మరణవార్త తెలుసుకొన్న మండల బిఆర్ఎస్ నాయకులు మృతుని పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్,మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్,మండల సీనియర్ నాయకులు సూదిరెడ్డి గోపిరెడ్డి,పిట్టా శ్రీను,ముత్యాల నరసింహారావు,తాటి నరేష్,చల్లా పాల్గొన్నారు.

## వైద్యులు అందుబాటులో

సోమవారం త్రిపురారం మండలంలోని పెద్దదేవులపల్లి, త్రిపురారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆరోగ్య కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని, మందుల కొరత లేకుండా జిల్లా కేంద్రం నుంచి తెప్పించుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రాలు పరిశుభ్రంగా ఉంటేనే వచ్చిపోయే రోగులు పరిశుభ్రంగా ఉండడానికి ఆస్కారం ఉంటుందన్నారు. ఆమె వెంట డాక్టర్లు మాలోతు సంజయ్, ప్రియాంక, స్టాఫ్ నర్సులు, నాగలక్ష్మి, హైమావతి, నళినికాంత్, గౌతమి, సూపర్‌వైజర్ కీరిబాయి ఉన్నారు.

## హైటెన్షన్ వైర్లు

అక్కడికక్కడే ప్రాణాలు విడిచింది. దీంతో తండావాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐటెన్షన్ వైర్ల సమస్యను స్థానిక అధికారులు మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఫలితం కనిపించలేదని వాపోయారు. ఉత్తమ మరణంతో కాసనా తండ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు నెలకొన్నాయి.

**న్యాయం చేయాలని తండావాసుల ధర్నా**

ఖమ్మం రూరల్ మండలం కస్నా తండాలో విద్యుత్ హై టెన్షన్ వైర్ల కారణంగా మరణించిన ముత్తమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం- మహబూబాద్ జాతీయ రహదారిపై కస్నా తండవాసులు ధర్నాకు దిగారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పల్లెగూడెం సబ్ స్టేషన్ ఎదుట ముత్తమ్మ మృతదేహాన్ని ఉంచి ఆందోళన నిర్వహించారు. ఇరువైపుల వాహనాలు రాకుండా అడ్డుకోవడంతో హై టెన్షన్ వాతావరణం నెలకొంది.
మండుటెండలో ప్రధాన రహదారిపై కూర్చొని విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యాన్ని ఖండిస్తూ నినాదాలు చేశారు. తమ సమస్యను విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోయిందన్నారు. ధర్నా కార్యక్రమంలో చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు ఘర్షణకు తావు లేకుండా ఉండేదుగాను ఖమ్మం రూరల్ పోలీస్ అధికారులు పటిష్ట బందోబస్తు చేపట్టారు.